# చిత్ర జగత్

★★★ మా మద్రాసు సినీవిలేఖరి ★★★

## ★ నెల్లూరువారి చిత్రంఅంతా పూర్తయి విడుదలకు ఎదురుచూస్తున్నది
## ★ నాగిరెడ్డిగారి హిందీచిత్రం
## ★ తారాచంద్ బర్జాత్యా-ఏక్ దమ్మున ఏడుభాషల్లో చిత్రనిర్మాణం!
## ★ పేకేటిగారి కన్నడచిత్ర దర్శకత్వం

### నెల్లూరువారి చిత్రం

నెల్లూరు 'విజయ మహల్' సంబంధీకులు, 'తోడు-నీడ' చిత్రనిర్మాతలు చిల్లకూరు వెంకురెడ్డి, అల్లంపాటి రామిరెడ్డి గారలు యిప్పుడు మళ్లీవొక తెలుగుచిత్రాన్ని తీశారు. అయితే అప్పటి 'విజయభట్ మువీస్' యిప్పుడు 'విజయవర్ధన మువీస్' గా మారింది.

తమిళంలోని ఎస్. బాలచందర్‌గారి 'బొమ్మై' చిత్రాన్ని ఆధారం చేసుకొని 'ఉపాయంలో అపాయం' పేరుతో తీశారు. చిత్రం దాదాపు పూర్తయివిడుదలకుఎదురుచూస్తున్నది. ఆ దుర్తికి యింతకాలం జూనియర్‌గా ఆడుకుంటూవుండిన టి. కృష్ణగారు దీనికి దర్శకత్వం వహించారు. కృష్ణ, విజయనిర్మల, రామ్మోహన్, గుమ్మడి, నాగభూషణం, గీతాంజలి, రామకృష్ణ, రాజ్‌బాబు వగైరాలు గాక అతిథితారలుగా జమున, కాంతారావు, చలం, రమణారెడ్డి, సూర్యకాంతం వగైరాలంతా యిందులో కన్పిస్తారు. డిస్ట్రిబ్యూటర్స్ పూర్తావారు. ఈ నెల్లూరు నిర్మాతలుస్థిరపడితే యీచిత్రంతోనే స్థిరపడాలి.

### శ్రీ నాగిరెడ్డిగారి హిందీచిత్రం

అక్టోబరులో అఖిలభారత స్థాయిలో ఒకేసారిగా విడుదలచేయనున్న 'రామ్-శ్యామ్' చెంగరు శ్రీ బి. నాగిరెడ్డిగారు బొంబాయి వెళ్లివచ్చేశారు. ఈ చిత్రాన్ని 11 నెలలో పూర్తిచేశారు. ఒక హిందీ చిత్రం, పెద్ద నటీనటులతో 11 నెలల్లో పూర్తికావడం సామాన్యంకాదు. దిలీప్ 'ఆపె రెషెన అపరేషన్' అడ్డురాకపోతే 8 నెల్లలోనే పూర్తిచేసివుండేవారు.

హిందీలో చిత్రం తియ్యాలన్నకోరిక శ్రీ నాగిరెడ్డిగారికి ఈ నాటిదికాదు. పాతాళభైరవిని హిందీలో తీద్దామనుకున్నారు. అయితే దాని హక్కులు ఎస్. ఎస్. వాసన్ అప్పటికే కొనివేశారు. మిస్సమ్మను హిందీలో తియ్యాలని నర్గిస్, దేవానంద్ లను బుక్‌చేశారు. మొదటిపాట రికార్డు జరుగుతుండగా పెర్సనల్ అవరోధాలతో దానికి స్వస్తిచెప్పారు. ఆ తర్వాత ఎ. వి. ఎం. వారు మిస్. మేరీగా దాన్ని తీశారు. ఆపైన 'గుండమ్మకథ' తియ్యాలనుకున్నారు. కిశోర్‌కుమార్ లభ్యంకాకపోవడంతో అది మానివేశారు.

'ఎంగవీట్టుపిళ్ళె' తీస్తుండగా దిలీప్ మద్రాసువచ్చారు, ఆసియాలోకల్లా పెద్దదైన స్టుడియో ఫ్లోర్ తగలబడిపోతున్న సమయంలో దిలీప్, నాగిరెడ్డిగారికి మాట యిచ్చాడు. ఆ తర్వాత ఐదు నెలలకు ఆరవ చిత్రంచూచి దిలీప్ అగ్రిమెంట్‌యిచ్చారు. మొదట్లో 'వైజయంతిమాల'తో తీసిన భాగాలు 'తీసివేయడం' ఆ స్థానంలో వహిదారెహమాన్‌ను తీసుకోవడం జరిగింది. అంతపెద్ద స్టుడియో యజమానికే ఒకచిత్రం తీయడానికి ఇంతకాలంపడితే...

### తారాచంద్ బర్జాత్యా

తెలుగు రంగంలో శ్రీ తారాచంద్ బర్జాత్యా ప్రవేశం కొందరికి సింహస్వప్నంగావుంది. ఈయన అతిచౌకగా అద్భుతమైన చిత్రాలు తీస్తాడుమరి. అదేమిదేమని ఏడుభాషలలో చిత్రనిర్మాణం ఏక్‌దమ్మున ప్రారంభించడం మాటలా?

* * *

రాజశ్రీ ప్రొడక్షన్స్‌వారు తెలుగు, తమిళంలో 'జీవన్‌మృత్యు' తీస్తున్నారు. వాటికి శ్రీ భీమసింగ్‌ను దర్శకుడుగా నియమించారు. ఈరెండు ఈస్ట్‌మన్‌కలర్‌లో తీస్తారు. శ్రీ డి. నరసరాజు తెలుగుమాటలు, స్క్రీన్‌ప్లే వ్రాస్తున్నారు. ఎన్. టి. రామారావు హీరో. మిగిలిన నటీనటుల ఎన్నిక జరుగుతోంది.

### కన్నడ చిత్రానికి పేకేటి దర్శకత్వం

పేకేటి ఈమధ్య ఎక్కువగా వేషాలు వేయడంలేదని తెలుసు. ఆయన జయంతి మీద, కన్నడంపైన తన దృష్టిని కేంద్రీకరించారు. దానికి ఫలితంగా ఆమె ప్రధాన కన్నడతార, తాను దర్శకుడు

—తరువాయి 7 వ పేజీలో




'నాట' కారేకాదు, మాటకారికూడా .... ఫిలింఫ్యాన్స్ సభలో వుపన్యసిస్తున్న బేబీ పద్మిని



డాక్టరు బెజవాడ గోపాలరెడ్డిగారినుండి అవార్డునందుకుంటున్న శ్రీ అక్కినేని నాగేశ్వరరావు.



ఉత్తమనటి బహుమానాన్ని స్వీకరిస్తున్న శ్రీమతి సావిత్రి



ఉత్తమ సహాయనటి కుమారి గీతాంజలి



ఉత్తమ చిత్రనిర్మాతలు ఎ. వి. ఎం. కు చెందిన శ్రీ మురుగన్

# ★ ప్రశ్నోత్తరావళి ★

**రాధాకృష్ణారెడ్డి కలిచెలపాళెం**

ప్ర: నా అభిమాన తారామణి కృష్ణకుమారి వివాహం ఎప్పుడండీ? ఎవరితోనండీ?

జ: వివాహం సుముహూర్తంనాడు. ఆమె ప్రియునితోనే.

ప్ర: కృష్ణకుమారి శీలవతి, అందగత్తె అని నేనంటే కాదని నా మిత్రుడు వాదిస్తున్నాడు—

జ: వాదించుకోండి, ఆమెకొచ్చిన నష్టం లేదు.

> ప్రశ్నలు పంపవలసిన చిరునామా
> ★
> Zamin Ryot - Cenema Correspondent,
> 12 B-Subba Reddy St.,
> MADRAS-33.
> దయచేసి అడ్రసు ఇంగ్లీషులో వ్రాయ ప్రార్థన

**కె. లక్ష్మీప్రసూన కావలి**

ప్ర: శ్రీ పి. బి. శ్రీనివాస్‌ను కలుసుకోవడానికి రెండు మూడు పర్యాయాలు వచ్చినా యెక్కడుండేదీ తెలియలేదు—

జ: మీరువచ్చినపుడు ఏ. క్కడో స్టుడియోలో పాట రికార్డింగ్‌లో వుండి వుంటాడు. కాకుంటే శ్రీనివాస్‌ను కలుసుకోవడం కష్టంకాదే!

**ఏ. దశయ్య మల్లూరు**

ప్ర: ప్రేమ గుడ్డిది అంటాను, మీరేమంటారు?

జ: కుంటిది, చెవిటిదికూడా.

ప్ర: నాగేశ్వరరావు హీరోగా, దేవిక హీరోయిన్‌గా నటించిన చిత్రం ఏదైనా వుందా?

జ: ఇంతవరకు లేనట్లే.

**కె.ఎం.ఎస్. రెడ్డి చెల్లయపాళెం**

ప్ర: కాంతారావు నటించిన చిత్రాలలో గొప్పదియేది?

జ: వారిదృష్టిలో అన్నీగొప్పవే! కానవుడు నటించివుండేవారేకాదుగా!

**చంద్రశేఖరరావు కొరుటూరు**

ప్ర: రాజసులోచనను కొత్తసినిమాలలో చూడలేమా?

జ: ఒకటో అరో కొత్తచిత్రాలలో నటిస్తోంది గా!

**మాలకొండయ్య ఏడవలూరు**

ప్ర: మీకు ఎక్కువగా తెలిసినవారెవరండీ ఈ ప్రపంచంలో?

జ: కనిపించనివేవుడు, తిరగని కోరిక, అల్లంతదూరంలో తప్పుకొనే మెరిసే అదృష్టం.

**ఎం. వెంకయ్య బ్రాహ్మణకర**

ప్ర: చూపుల్లో మనసులు కలుపుకొని, ఆ యువతిని పొందలేని అభాగ్యజీవిని ఏమని పిలవాలి?

జ: గట్టిగా ఏమనీ పిలవకండి. వచ్చే జన్మకుగానీ ఆ పిలుపు వినిపించక పోవచ్చు.

**ఎం. ఆర్. మిత్ర గూడూరు**

ప్ర: నేను మా కాలేజిలో ఒకఅమ్మాయిని చూదాను. అలాటిచెల్లెలుంటే బాగుండు ననుకున్నాను. ఆ అమ్మాయి నన్ను ప్రేమించి పెళ్లి చేసుకోవాలని ఉంది. మంచిదా?

జ: క్షేమంగా! ఆ అమ్మాయి మీ కళ్ళఎదుట వుండాలని, ఆత్మీయం కావాలని మీ తహతహ. ప్రియబాంధవి అయితే మంచిదేగా!

**ఎస్. బాలకృష్ణయ్య నరుకూరు**

ప్ర: జీవితంలో ముఖ్యంగా మానవుడు సాధించవలసినదేమిటి?

జ: భగవంతుని అనుగ్రహం.

—తరువాయి 7 వ పేజీలో

